




# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 8 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8


# ప్రయత్నించండి.. ఫలితాన్ని ఆనందించండి

### భవిష్యత్తున్న మీరు మాయమాటలు నమ్మొద్దు

### మీరు సహకరిస్తే ఇంకా అభివృద్ధి చేసుకుందాం

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 07, మనం న్యూస్ ప్రతినిధిః ఎన్ని అడ్డంకులెదురైనా ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివితే ఎంతటి విజయాన్నైనా అవలీలగా జయించవచ్చని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలో ఉచిత పోలీస్ శిక్షణ ద్వారా ఎంపికైన ఎస్ఐ, కానిస్టేబుళ్లకు పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఎంపికైన ఉద్యోగార్థులు, వారి తల్లిదండ్రుల అభిప్రాయం వారి మాటల్లోనే తెలుసుకొని అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీరు సహకరిస్తే ఎంతటి కష్టమైన పనినైనా తాను చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.ప్రభుత్వ ఉద్యోగం పొందడం అంటే వారి జీవితాల్లో వెలుగులు నింపడమేనని, పోటీ తత్వానికి అనుగుణంగా మిగతా 2లో..





## మహిళల ఆరోగ్య సంరక్షణకై మంత్రి ప్రత్యేక శ్రద్ధ

-దేశంలో ఎక్కడా లేని విధంగా ఋతుప్రేమ అమలు

-స్టీల్ బ్యాంక్‌లతో ప్లాస్టిక్ వినియోగానికి చెక్

-మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల

7 లో



## ‘కోడ్’ కూతకు ముందే ఓటర్లకు తాయిలాలు

-దుబ్బాక నియోజకవర్గంలో గిఫ్టలతో మొదలైన ప్రలోభాల పర్వం

-ఓటర్లను మచ్చిక చేసుకోడానికి బిఆర్ఎస్, బీజేపి నాయకుల పాట్లు

-డ్రైవింగ్ లైసెన్స్‌లు, హెల్మెట్‌లు అందిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

-మహిళలకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ, చీర, గొడుగు ఇస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

తొగుట, అక్టోబర్ 07, మనం న్యూస్ః వచ్చే డిసెంబర్ నెలలో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల సందడి అప్పుడే దుబ్బాక నియోజకవర్గంలో మొదలైంది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ కూడా త్వరలోనే వెలువడే అవకాశం ఉండడంతో ఎన్నికల నగారా మోగకుండానే దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్, బీజేపి పార్టీ నేతల ప్రలోభాల పర్వం మొదలైంది. గత నెలలో బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ముఖ్యమంత్రి ప్రకటించగా దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థిగా ప్రస్తుతం మెదక్ ఎంపిగా కొనసాగుతున్న కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఖరారు చేయగా, బీజేపి అభ్యర్థుల జాబితా ఎంపిక కాకపోయినప్పటికీ సిట్టింగ్ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు మళ్లీ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంకా ప్రకటించాల్సింది. ఈ తరుణంలో దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందంగా ఎన్నికల కోడ్ రాకముందే ఓటర్లను ప్రలోభపెట్టడానికి బిఆర్ఎస్, బీజేపి పార్టీలు పాట్లు పడుతున్నాయి. మొదటగా యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌ల



పేరిట వారి వద్ద నుండి దరఖాస్తు తీసుకొని లెర్నింగ్ లైసెన్స్‌లు ఇప్పించే పని మొదలు పెట్టారు. బిఆర్ఎస్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి లెర్నింగ్ లైసెన్స్‌తోపాటు హెల్మెట్‌లు సైతం అందిస్తున్నారు. ఇక బీజేపి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉన్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు లెర్నింగ్ లైసెన్స్‌లతోపాటు మహిళలకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇప్పిస్తామని రిజిష్టర్ చేసుకున్న వారికి వారు ఎన్నుకున్న సమయాన్ని బట్టి తన క్యాంప్ కార్యాలయాని వచ్చి డ్రైవింగ్ శిక్షణ తీసుకోవాలని సూచిస్తున్నారు మిగతా 2లో..



## రెండు లక్షల ప్రమాదబీమా చెక్కు అందజేసిన చింతా ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబర్ 07, మనం న్యూస్ః కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సాయిబాబా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబానికి రూ. 2 లక్షల ప్రమాదబీమా కింద బీమా చెక్కును శనివారం జిల్లా కేంద్రంలోని చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సిడిసి ఛైర్మన్ బుచ్చిరెడ్డి, సిడిసి మాజీ ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి బీజేపి సీనియర్ నేత అందె నరసింహారెడ్డి



మెదక్, అక్టోబర్ 07, మనం న్యూస్ః నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన సీనియర్ బీజేపి నాయకుడు అందె నరసింహారెడ్డి శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 30 ఏళ్లుగా బీజేపిలో పని చేస్తున్న క్రియాశీల నాయకుడు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నాయకుడు రాష్ట్రంలో ఏనాటికైనా బీజేపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసే వ్యక్తి. బీజేపి నిర్వహించిన అనేక కార్యక్రమంలో పాల్గొనే నేత, ప్రస్తుతం బీజేపి మెదక్ జిల్లా అధ్యక్షునిగా పని చేస్తున్న గడ్డం శ్రీనివాస్ తనను పట్టించుకోవడం లేదనే బాధతో తీవ్ర ఆవేదనకు గురై ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ బీజేపి మెదక్ జిల్లా అధ్యక్షుని తీరు చాలా దారుణంగా ఉందన్నారు. అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం జీవితాలు త్యాగం చేసిన పాత బీజేపి కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు జిల్లా అధ్యక్షులు పని చేస్తున్నాడ.. అని ప్రశ్నించారు. జిల్లాలో అనేక మంది బీజేపి కార్యకర్తలు జిల్లా అధ్యక్షుడిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ భవన నిర్మాణానికి కాట శ్రీనివాస్ గౌడ్ విరాళం



పటాన్‌చెరు, అక్టోబర్ 07, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ భవన నిర్మాణానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో భుజంగరెడ్డి, నారాయణ, లింగమయ్య, నాగరాజు, భాను ప్రసాద్, శ్రీకాంత్, నాగరాజు, శ్రీశైలం, రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయత్నించండి.. ఫలితాన్ని ఆనందించండి

మొదటి పేజీ తరువాయి..

విద్యార్థులు సన్నద్ధులై ఉద్యోగాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తున్న మీరు మాయ మాటలు వినకుండా మిమ్మల్ని నమ్ముకున్న తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్నారు. మీరు సాధించిన విజయం మీ ఒక్క కుటుంబానికే కాకుండా గ్రామానికి, నియోజకవర్గానికి స్ఫూర్తినివ్వాలని కోరారు. సిపి శ్వేత మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చి ఉద్యోగాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఫిజికల్ టీచర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఎనలేని కృషి చేస్తున్నారని, వారందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు. ఇదిలా ఉండగా క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తూ రూ.11 కోట్లు





మంజూరు చేసి గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ ట్రాక్ మంజూరు చేస్తున్నట్లు మంత్రి హరీష్‌రావు తెలిపారు. పట్టణంలోని జయశంకర్ స్టేడియంలో బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులను టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఛైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డితో కలిసి శుక్రవారం రాత్రి ప్రారంభించారు. బాస్కెట్ బాల్ క్రీడను ఎంతో ఆసక్తిగా కాసేపు వీక్షించారు. పట్టణ ఫుట్‌పాత్‌లపైన సుందరీకరణలో భాగంగా హౌజింగ్ బోర్డు కాలనీలో సుడా ఆధ్వర్యంలో వీధి దీపాలను ప్రారంభించారు. మొత్తం 770స్తంభాలతో విద్యుత్ దీపాలతో పట్టణమంతా వెలుగుతుందన్నారు.

# ఇల్లు దగ్ధం కేసులో పది మంది నిందితుల రిమాండ్

### పరారీలో మరికొంతమంది: దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ

దుబ్బాక, అక్టోబర్ 07, మనం న్యూస్ః అక్టోబర్ 2వ తేదీన దుబ్బాక మండలం హబ్సీపూర్ గ్రామంలో ఒక మహిళ హత్య కేసులో రిమాండ్‌కు వెళ్లిన నిందితుడి ఇంటిని పక్కా ప్లాన్‌ప్రకారం దగ్ధం చేసిన కొంతమంది నిందితులలో పది మంది నిందితులను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 6వ తేదీ రాత్రి సమయంలో బైండ్ల బాలవ్వ అనే మహిళను హత్య చేసిన మద్దెల నవీన్ అనే నిందితుడి ఇంటిని మృతురాలి కుటుంబ సభ్యులతోపాటు గ్రామానకిఇ చెందిన కొంతమంది మహిళలు ఈనెల 2వ తేదీన నిందితుడి ఇంటి తాళాన్ని పగులగొట్టి ఇంట్లోని వస్తువులను పూర్తిగా ధ్వంసం చేసి తగులబెట్టారన్నారు. దీంతో ఘటనపై వచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఘటనకు పాల్పడిన వారిలో కొంతమందిని అదుపులోకి తీసుకొని శనివారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా, మిగతా నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లో తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.




# 'కోడ్' కూతకు ముందే ఓటర్లకు తాయిలాలు

మొదటి పేజీ తరువాయి..

అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ఇంటింటికి ఎమ్మెల్యే ఫోటోతో ఉన్న బ్యాగులను పంచుతూ అందులో మహిళలకు చీర, గొడుగులను గ్రామ బీజేపి నాయకులచే అందిస్తూ రఘునందన్‌రావుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇరు పార్టీల నేతలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న కృతనిశ్చయంతోనే ఇలా తాయిలాల జాతరకు తెరలేపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇంకా ఎన్నికల నాగారా మోగనేలేదు అప్పుడే ఎన్నికల సమయం ముంచుకొచ్చిందా... అన్న రేంజ్‌లో తాయిలాల పర్వం సాగుతోంది. ఇప్పటి నుండే ప్రజలను మచ్చిక చేసుకొని తాయిలాల వర్షంలో ఓటర్లను తడిచి ముంచెత్తుతున్న బిఆర్ఎస్, బీజేపి నేతల ఆశలను నెరవేరుస్తారా లేక నిండా ముంచుతారా ఫలితం ఏవిధంగా ఉంటుందో ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

**–ఓటర్లకు దసరా బోనాంజా సిద్ధమేనా...?**

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం మొదలు కావడంతో ఓటర్లను ప్రసన్నం







చేసుకోవడానికి రాజకీయ పార్టీలు ఏదో ఒక రకంగా తంటాలు పడుతున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు అంది వచ్చిన అవకాశాలతో ఓటర్లకు తాయిలాలు అందించే విషయంలో ఏ మాత్రం వెనుకాడడం లేదు. తాజాగా తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకునే దసరా వేడుక ఇప్పుడు వారికి మరో ప్రచారాస్త్రంగా మారిపోనుందనడంలో సందేహం లేదు. దసరా సందర్భంగా తెలంగాణలో విందు వినోదాలు జరుపుకునే సంస్కృతి ఆనవాయితీగా వస్తుంది. అత్యంత ఘనంగా జరుపుకునే ఈ దసరా వేడుక రాజకీయ నాయకులకు మరో ప్రచారాస్త్రంగా వాడుకునే అవకాశం వచ్చింది. పండుగ సందర్భంగా తెలంగాణలో విందు వినోదాలు జరుపుకునే సంస్కృతి ఆనవాయితీగా ఉండగా గత ఉప ఎన్నికల్లో చూసిన విధంగా ఇంటింటికి నాన్‌వెజ్, మందు పంపిణీ చేసి ఓటర్ల దృష్టిలో పడేలా నిమగ్నం అయ్యారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దసరా దావత్‌ల అరేంజ్‌మెంట్‌లతో అభ్యర్థులకు ఖర్చులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఈసారి దసరా పండుగ ఫుల్ జోష్‌లో ఉండేలా కనిపిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి



చిన్నకోడూరు, అక్టోబర్ 07, మనం న్యూస్ః గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన ముందుకు సాగుతుందని జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అన్నారు. మండల పరిధి అనంతసాగర్ గ్రామంలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి, రెడ్డి సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం ఇబ్రహీంనగర్ గ్రామంలో కురుమ సంఘం మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూ.5.60 కోట్లతో గోనెపల్లి, ఇబ్రహీంనగర్ మధ్య నిర్మించిన వంతెనను ప్రారంభించారు. గ్రామంలో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం రాముని పట్లలో గౌడ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం రామునిపట్ల గోనెపల్లి మధ్య రూ. 14.45 కోట్లతో నిర్మించనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు అనంతసాగర్ గ్రామ రెడ్డి సంఘం సభ్యులు మా ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే వేస్తామంటూ ఏకగ్రీవ తీర్మాణ పత్రాన్ని పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్‌లు చామకూర విజయ, నెమలి సుభాష్ గౌడ్, తాళ్లపల్లి స్వరూప, రామునిపట్ల సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, అనంతసాగర్ ఎంపిటిసి గంగ సరిత పర్శరాములు, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం కనకరాజు, పార్టీ సీనియర్ నాయకులు బాపురెడ్డి, రవిందర్‌రెడ్డి, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు
# ఈనెల 9 ఆఖరి తేదీ

### కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్



మిరుదొడ్డి, అక్టోబర్ 07, మనం న్యూస్ః పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈనెల 9వ తేదీ చివరి తేదీ అని మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మరోసారి తేదీని పొడిగించే అవకాశం లేదన్నారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 2023-2024కు గాను ఈనెల 9లోపు ప్రవేశం పొందాలన్నారు.

## గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు అందజేత



ములుగు, అక్టోబర్ 07, మనం న్యూస్ః సొంత ఇల్లు కట్టుకోవాలనుకునే ప్రజల కలలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారని ఏఎంసి ఛైర్మన్ జాంగిర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు అన్నారు. శనివారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు అందిస్తుందన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణంలో కొంత ఆసరాగా నిలుస్తుందన్నారు. ప్రతి లబ్ధిదారుడు త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్, జెడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, ఎంపిటిసి లింగారిబాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బాలరాజు, శ్రీరామ్, కరుణాకర్‌రెడ్డి, దశరథ, నాగేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలి

### సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్



మిరుదొడ్డి, అక్టోబర్ 07, మనం న్యూస్ః పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఇస్తున్న వేతనాన్ని నెలకు రూ. 18 వేలు అందించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం మిరుదొడ్డిలో నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల సమ్మె 10వ ఓజుకు చేరడంతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వం ప్రమాదబీమాతోపాటు హెల్త్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లతో అదనంగా పనులు చేయిస్తూ వారిపై భారం మోపుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సరస్వతి, కవిత, బాలమణి, మాలతి, మమత, రేణుకతోపాటు తదితరులు ఉన్నారు.

## పలు గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ



కొండపాక, అక్టోబర్ 07, మనం న్యూస్ః కొండపాక కుకునూరుపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో బతుకమ్మ చీరలు, గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లను శనివారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు పంపిణీ చేశారు. కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి, లకుడారం గ్రామాల్లో సర్పంచ్‌లు మిట్టపల్లి వసంత రుషి, కందూరి కనకవ్వ ఐలయ్య బతుకమ్మ చీరలను గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లను అందజేశారు. అలాగే తిమ్మారెడ్డిపల్లిలో గ్రామంలో సర్పంచ్ రవిందర్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## నవంబర్ 23న జరిగే మాదిగల యుద్ధభేరిని విజయవంతం చేయాలి

### ఎంఆర్‌పిఎస్ టిఎస్ కోర్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్ మాదిగ

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 07, మనం న్యూస్ః సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయమైన వాటా కోసం మాదిగలంతా ఐక్య పోరాటం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ కోర్ కమిటీ సభ్యులు గుర్రాల శ్రీనివాస్ అన్నారు. నవంబర్ 23న హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన మాదిగల యుద్ధభేరి కార్యక్రమం కరపత్రికను శనివారం సిద్దిపేటలో సంఘం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు ముందే జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు సీట్లు కేటాయించి మాదిగలకు సామాజిక న్యాయం చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. డప్పు చెప్పు వృత్తిదారులకు వెంటనే నెలకు రూ. 4వేల పెన్షన్ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం అందిస్తున్న దళితబంధు పథకాన్ని మాదిగలందరికీ ఎన్నికల ముందే అందించాలన్నారు. మాదిగ హక్కుల సాధన కోసం నవంబర్ 23న ఇందిరా పార్కు వద్ద నిర్వహించతలపెట్టిన మాదిగల యుద్ధభేరీని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్, రాష్ట్ర కార్యదర్శి కాశపాక రాజేందర్, జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, దేవులపల్లి రాజేందర్, గడ్డ వెంకటేష్, ఎర్ర ఎల్లం, ముకుందం, సంజీవ్, రాజమల్లు పాల్గొన్నారు.

## దళిత నేత ఇమానియల్‌ను పరామర్శించిన డిబిఎఫ్ శంకర్



దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లికి చెందిన సీనియర్ దళిత నాయకుడు ఇమానియల్‌ను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పరామర్శించారు. ఇటీవల ఇమానియల్ చిన్న కుమారుడు విద్యాసాగర్ మరణించిన విషయం తెలుసుకొని శనివారం నాడు డిబిఎఫ్ రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ నేతలు శంకర్, డా. కుమార్, దాసరి ఏగొండ స్వామి, దుబాషి సంజీవ్, బ్యాగరి వేణు, నాంపల్లి, నర్సింలు, రమేష్ తదితరులు గొడుగుపల్లిలో ఇమానియల్‌ను పరామర్శించి తన కొడుకు విద్యాసాగర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

# ముదిరాజ్‌లకు రాజకీయ పార్టీలు మేనిఫెస్టో ప్రకటించాలి

### బిసి డి నుండి బిసి ఏలోకి మార్చాలి



కొమురవెల్లి, అక్టోబర్ 07, మనం న్యూస్ః రాజాయధికారం వస్తేనే ముదిరాజ్‌ల బతుకులు బాగుపడుతాయని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా మాజీ డైరెక్టర్ తేలు ఇస్తారి అన్నారు. ఆదివారం పెరేడ్ గ్రౌండ్‌లో ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో మన ఆత్మ గౌరవ బహిరం సభ ఇంటిఓ మనిషి జెండా పట్టి తరలి వెళ్లాలి. ఈ సందర్భంగా వీరు కొమురవెల్లి గెస్ట్ హౌజ్ ముందు వాల్ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో చట్ట సభల్లో స్థానం లేక ముదిరాజ్‌లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు అత్యధికంగా అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయించే పార్టీకే ముదిరాజ్‌ల ఓట్లు పడుతాయని, లేనిపక్షంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల ఉపాధ్యక్షులు తేలు శ్రీనివాస్, కొమురవెల్లి గ్రామ సర్పంచ్ సార్ల కిష్టయ్య, రసూలాబాద్ ఉప సర్పంచ్ అన్నబోయిన సురేష్, బచ్చలి శ్రీశైలం, నీల బిక్షపతి మల్లం బాలయ్య, దండు నరిసలు, పాశం చంద్రయ్య, రమేష్, మేడికుంట శ్రీను, గొల్లపల్లి ఆంజనేయులు, పాశం శ్రీనివాస్, రవి, సార్ల సురేష్, గొల్లపెల్లి నాగరాజు, పాశం యాదగిరి, తేలు పెద్దులుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి మోటార్‌బైక్ అందజేత

### యువతీ యువకులకు హెల్మెట్ల పంపిణీ



దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్ః యువతీ యువకులకు గొప్ప అవకాశాన్ని తలపెట్టి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను పిఎసిఎస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి శనివారం అందించారు. మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఎంపి ప్రభాకర్‌రడెడ్డి ఆదేశానుసారం యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ అప్లై చేసి లెర్నింగ్ అందజేశామన్నారు. అలాగే వికలాంగుడైన కొండల్‌రెడ్డి యువకుడికి ద్విచక్ర మోటార్ బైక్‌ను ఎంపి ప్రభాకర్‌రెడ్డి సొంత ఖర్చులతో తీసుకువచ్చిన బైక్‌ను అందించామని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వికలాంగులకు మోటార్ బైక్‌లను సొంత డబ్బులతో ఇచ్చినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. లెర్నింగ్ లైసెన్స్‌తోపాటు హెల్మెట్లను కూడా ప్రభాకర్‌రెడ్డి సహకారంతో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి కుమార్, ఎంపిటిసి మల్లేశం, దౌల్తాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సంభగ యాదగిరి, సోషల్ మీడియా అధ్యక్షులు గుంటి బాలకృష్ణ, వీరమ్మ, శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్య రక్షకులు ఆశా వర్కర్లు

**-ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లు వెంటనే పరిష్కరించాలి**

**-ఆశా వర్కర్ల సమ్మెకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు మద్ధతు**

**-కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్**

దుబ్బాక టౌన్, అక్టోబర్ 07, మనం న్యూస్ః ప్రతి రోజు ప్రజల్లో ఉంటూ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాల్సిందేనని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం రోజున దుబ్బాక పట్టణంలో పదమూడు రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమ్మెకు ఆయన మద్ధతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండేది ఆశా వర్కర్లేనని, కరోనా కష్ట సమయంలో కూడా తోటి వారే దూరమైన సందర్భంలో కూడా వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించిన ఘనత ఆశా వర్కర్లకే దక్కుతుందన్నారు. దినసరి కూలీ కూడా నెలకు రూ. 15 వేల వరకు సంపాదించడం జరుగుతుందని, కానీ ఆశా వర్కర్లకు రూ . 9750 వేల వర్క్ పే చెల్లించడం బాధాకరమన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ అయిన రూ.18 వేల వేతనాన్ని ఈ ప్రభుత్వం ఖచ్చితంగా చెల్లించాల్సిందే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంబరాల పేరిట ఆత్మీయ సమ్మేళనాల పేరిట ఎన్నో





వృధా ఖర్చులు చేసిందని, దానిలో పది శాతం ఆశా వర్కర్ల సమస్యల కోసం వెచ్చించినా 25 వేల ఆశా వర్కర్లకు న్యాయం జరుగుతుందన్నారు. వారు అడుగుతున్న ఉద్యోగ భద్రత, వారికి, ప్రమాద భీమా, అర్హత ఉన్న వారికి ఏఎన్ఎంలుగా ప్రమోషన్ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపైనే ఉందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని గొప్పలు చెప్తున్నారే తప్ప పేద ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న ఆశా వర్కర్లను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే ధర్నాలు, సమ్మెలు ఏమీ ఉండవని చెప్పిన ఈ ప్రభుత్వం నిన్నగాక మొన్న అంగన్‌వాడీలు, జూనియర్ అసిస్టెంట్‌లు, నేడు ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్‌ల కోసం సమ్మె చేయడం బాధాకరమన్నారు. అనునిత్యం ప్రజల సమస్యల కోసం 32 రకాల రిజిష్టర్లను ఆశా వర్కర్లు నిర్వహిస్తున్నారని, వాటిని ప్రభుత్వమే ప్రింట్ చేసి అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో వీరి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని బీజేపి పార్టీ పక్షాన ఆశా వర్కర్లకు సంపూర్ణ మద్ధతు తెలుపుతున్నామన్నారు. ఎన్నికల షెడ్యూల్ లోపలే వీరి డిమాండ్‌లు నెరవేర్చాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్‌కుమార్ గుప్త, రఘోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, నాయకులు శ్రీకాంత్, రాగుల వినీత్ గౌడ్, బోయ రాజశేఖర్, విభీషణ్‌రెడ్డి, పల్లె నిహాల్ గౌడ్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరిచిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**-పదవీకాలం ముగుస్తుండడంతో ప్రజలపై పట్టింపు లేదు**

**-గృహలక్ష్మి, పంట నష్టం జాడలేదు**

**-సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**

కొమురవెల్లి, అక్టోబర్ 07, మనం న్యూస్ః నియోజకవర్గ అభివృద్ధి సోయిని మర్చిపోయి ప్రజలను పట్టించుకోకుండా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తిరుగుతున్నాడని సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ జనగామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మార్చుతారన్న ప్రచారం ప్రారంభంతోనే నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా తిరుగుతున్నాడని, హడావిడిగా పూర్తికాని పనులను ప్రారంభిస్తూ కమీషన్‌లు దండుకున్నాడని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు ఓట్లేసిన పాపానికి సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నా ముత్తిరెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు మొదటి దఫా డబ్బులు ఇస్తుంటే, ముత్తిరెడ్డి తనకు వచ్చే కమీషన్‌ల కోసం తిరుగుతున్నాడన్నారు. వడగండ్ల వానకు పంట నష్టం జరిగితే ఊరూరా తిరిగి పదివేలు ఇప్పిస్తామని రైతులకు హామీ ఇచ్చి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. బావ, బామ్మర్దులు



కలిసి పదేళ్లలో నియోజకవర్గ సంపదను దోచుకున్నారన్నారు. ఎన్నికలు రాగానే ముత్తిరెడ్డి జారుకుంటే గ్రామాల్లో దళితబంధు, గృహలక్ష్మి ఇండ్లు ఇస్తామని చెప్పి తీసుకున్న పైసలకు బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవిందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, శ్రవణచారి, ఉల్లంపల్లి నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# నేటి కార్మిక గర్జనను జయప్రదం చేయండి



చేర్యాల, అక్టోబర్ 07, మనం న్యూస్ః భవన నిర్మాణ కార్మిక సమస్యలపై నేడు జనగామ ప్రిస్టన్ గ్రౌండ్‌లో జరిగే కార్మిక గర్జన సభను జయప్రదం చేయాలని

**బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

ఏఐటియుసి రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శనివారం వీరన్నపేట, ముస్త్యాల గ్రామాల్లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సహజ మరణానికి రూ.1.30 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, గీత, నేత కార్మికులకు ఇచ్చే విధంగా 50 ఏండ్లు నిండిన భవననిర్మాణ కార్మికులకు రూ.6 వేల పెన్షన్‌తో అందించడంతోపాటు పలు డిమాండ్‌లతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్లా నాయకులు ఈరి భూమయ్య, దండబోయిన వెంకటేష్, పొన్నబోయిన మహేందర్, సిద్ధిరాం, భద్రయ్య, చేరాల ఎల్లవ్వ, మ్యాక లలిత, బింగి లచ్చవ్వ, రాసూరి వెంకటవ్వ, శిగుల్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా బీజేపి హఠావో నరెగె బచావో ఉద్యమం

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్‌: కోట్లాది మంది కూలీల ఆకలి తీరుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి నరేగా సంఘర్ష్ మోర్చ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పరిరక్షణకు బీజేపి హఠవో నరేగా బచావో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ తెలిపారు. శనివారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 3, 4, 5 తేదీలలో ఢిల్లీలో ఉపాధిహామీ పథకం, ఆహార భద్రతపై జాతీయ సదస్సు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా తీసుకున్న తీర్మానాలను వెల్లడించారు. చేసిన పనికి పదిహేను రోజుల్లో వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం చట్టాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. పని కల్పించని ప్రభుత్వం కూలీలకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి చట్టానికి విరుద్ధంగా 32479 కుటుంబాల జాబ్ కార్డులు తొలగించారన్నారు. మొత్తం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 5 లక్షల జాబ్ కార్డులను హక్కు దారులకు సమాచారం ఇవ్వకుండానే తొలగించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీకి బడ్జెట్‌లో నిధులు కొరత పెట్టకుండా పని హక్కులను కాపాడాలని డిమాండ్చ ఏశారు. కనీస వేతనం




ప్రతి రోజు రూ. 800లకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ముల్ నివాస్ సంఘ్ కేంద్ర కమిటీ సభ్యులు డా. కుమార్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాషి సంజీవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, నరిసలు, రమేష్‌లు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అందించాలి

### వీధుల్లో భిక్షాటన చేస్తూ నిరసన



దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్‌: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని వీధుల్లో భిక్షాటన చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఆశా వర్కర్లు కనీస వేతనం అందించాలని 13 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు కొనసాగిస్తున్న వైఫల్యాన్ని మానుకొని తక్షణమే రూ.18 వేలు అమలు చేయాలని వారు డిమాండ్ చే స్తూ వీధుల్లో భిక్షాటన చేశారు. ఆశా వర్కర్లకు కనీసవేతనం అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. 32 రకాల రిజిష్టర్లు ప్రభుత్వమే ప్రింట్ చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాణి, రేణుక, మాధవి, లావణ్య, బాలమణి, కృష్ణవేణి, శోభ, శాహెన్ బాలమణి, రజిత, మంజుల, షహీద్, భాగ్య, సుకన్య, సరిత , రాజేశ్వరి, స్వప్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు లెర్నింగ్ లైసెన్స్ అందించిన బీజేపి సీనియర్ నాయకులు



దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్‌: యువతీ యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లను బీజేపి సీనియర్ నాయకులు కనకరాజు శనివారం అందజేశారు. మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు లెర్నింగ్ లైసెన్స్‌లను మండల అధ్యక్షులు గణేష్‌తో కలిసి యువకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా యువతీ యువకులకు ఉచితంగా తన సొంత ఖర్చులతో లైసెన్స్‌లను అందిస్తున్నందుకు ఎమ్మెల్యే రఘునందన్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సాయం



దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్‌: నిరుపేద మైనార్టీ కుటుంబంలో కూతురు వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సాయం అందించినట్లు ఆర్టీసి కండక్టర్, విలేజ్ బస్ ఆఫీసర్ జయేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందినదూదే కుల హమీద్ కూతురు సానియా బేగం వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. అంతేకాకుండా హమీద్ ఎంతో కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. కాగా కూతురు వివాహ నిమిత్తం డబ్బులు లేకపోవడంతో ఐదు నెలల క్రితమే పెళ్లి చేయలేకపోయారని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ సమాచారం మేరకు తమ వంతు సహకారంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అదించారు. మరింతమంది మానవతావాదులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, ఆర్టీసి విలేజ్ బస్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో

# రైతులకు అవగాహన

### రీజనల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 07, మనం న్యూస్‌: అక్బర్‌పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి, దౌల్తాబాద్‌లో గ్రామాల్లో సబ్ డీలర్ శ్రీ సంగమేశ్వర ట్రేడర్స్ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ నాగప్ప, డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీ రైతు సేవ కేంద్రం లాలు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు సీనియర్ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి విన్నర్ ఎన్ఎంహెచ్ – 8352 గురించి రైతులకు వివరించారు. రబీ సీజన్‌లో విన్నర్ నూజివీడు కంపనీ మొక్కజొన్న రైతులు సద్వినియోగం చేసుకుంటే 45 – 50 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పన్యాల వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నూజివీడు విన్నర్ సీడ్స్‌ను రబీ సీజన్‌లో వాడడం ద్వారా రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పంజ రాజు, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లింగాల రాజిరెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ ఈరమైన నర్సింలు, వార్డు మెంబర్లు లింగాల దొడ్డారెడ్డి, టెరిటరీ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి, సీనియర్ సేల్స్ ఆఫీసర్ రంజిత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




కొండపాక, అక్టోబర్ 07, మనం న్యూస్‌: హక్కులు బాధ్యతలతోపాటు చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సీనియర్ జడ్జి రఘురాం, సివిల్ జడ్జి స్వాతి అన్నారు. ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా కొండపాక జూనియర్ కళాశాల, ఆనంద నిలయం వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. అలాగే జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి సమస్యలు ఏర్పడవన్నారు. ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఫోన్‌ను అవసరం మేరకే వినియోగించాలని, అధికంగా వినియోగించకూడదన్నారు. మైనర్ వివాహాలు చట్ట ప్రకారం నేరమని, మేజర్ అయిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ కృష్ణమోహన్, డిప్యూటీ డిఎం హెచ్ఓ శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఇందిర, ఎన్‌సిసి ఇంచార్జ అమరేందర్‌రెడ్డి, కొండపాక పిహెచ్‌సి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ముగింపు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 07, మనం న్యూస్‌: మంత్రి హరీష్‌రావు చొరవతో సిద్దిపేట నియోజకవర్గంలో సుమారు 26 గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషణ్ శిక్షణ కేంద్రం రెండవ బ్యాచ్ శిక్షణ శనివారంతో ముగిసింది. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల. మిట్టపల్లి గ్రామాల్లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, ఏపియం చంద్రం, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ రాజశేఖర్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు చొరవతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కేంద్రాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు త్వరలోనే కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తన్నీరు రేణుక శ్రీనివాస్, వంగ లక్ష్మి, శిక్షకులు లావణ్య, వాణి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద వధువు వివాహానికి కో ఆప్షన్ సభ్యుల ఆర్థిక సాయం

దౌల్తాబాద్, అక్టోబర్ 07, మనం న్యూస్‌: నిరుపేద కుటుంబంలో పుట్టి చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో హమీద్ కూతురు వివాహానికి మేము సైతం అంటూ దుబ్బాక నియోజకవర్గ కో ఆప్షన్ సభ్యులందరూ చేయూతను అందించి వారి మానవత్వాన్ని చాటారు. శనివారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన మైనార్టీ సోదరి వివాహానికి ఆర్థిక సాయం అందించడంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. నేటి సమాజంలో ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులకు గుండెల మీద పెనుభారంగా మారుతున్న కాలంలో నిరుపేద వధువుకు మేము సైతం అంటూ ముందుకు వచ్చి ఆడబిడ్డ పెళ్లికి మేమున్నామంటూ భరోసా కల్పించారు. గతంలో హమీద్ అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీ ఫెయిల్ అయి కుటుంబ పోషణ భారమైందన్నారు. కొందరి సహాయ సహకారాలతో ఆడబిడ్డ పెళ్లి చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకట్‌రెడ్డి, జిల్లా కో



ఆప్షన్‌లు సయ్యద్ రహీమొద్దీన్, కలీలుద్దీన్, అహ్మద్, పర్వేజ్, ఇస్మాయిల్, ఆసిఫ్‌ఖాన్, హైమద్, సలీం బాబా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ అంటేనే నమ్మకం విశ్వాసం

### -గృహలక్ష్మితో సొంతింటి కల సాకారం

### -ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః ప్రజల అవసరాలను గుర్తించి వారి కోసం వారికి అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ అంటేనే నమ్మకం విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తున్నారని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం అహ్మదీపూర్‌లో 122 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. అనంతరం లబ్ధిదారులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహలక్ష్మి పత్రాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళే ఇంటికి లక్ష్మి అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. మధ్యవర్తులు లేకుండా ఒక్క రూపాయి లంచం ఎంరికి ఇవ్వకుండా నేరుగా ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు ఇంటి మహాలక్ష్మి పేరు మీద జమ చేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు ఆశీస్సులతో అహ్మదీపూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. సద్ది తిన్న రేవు తలవాలని, సహాయం చేసిన వారిని మర్చిపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మత్తి రాజిరెడ్డి, ఎంపిటిసి ఆనందం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, ఉప సర్పంచ్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు

### ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ..50 కోట్లు మంజూరైనట్లు ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో రూ.3.50 కోట్లు సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి హరీష్ రావుకు గజ్వేల్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని గ్రామాలకు రూ.1.35 కోట్లు, కొండపాక మండలంలో రూ. 60 లక్షలు, మార్కుక్ మండలంలో రూ.70 లక్షలు, గజ్వేల్ రూరల్ మండలంలోని గ్రామాలకు రూ.85 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటూ దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారన్నారు.

## కొండపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు



గజ్వేల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోపి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ ఆలమ హుండీని శనివారం దేవాదాయధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన నగదును లెకికచారు. మూడు నెలల 20 రోజుల హుండీ ఆదాయం రూ.7, 95, 105లు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, సర్పంచ్ రజిత రమేష్, ఎంపిటిసి కావ్య దర్గయ్య, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఈ ఆదాయాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దేవాలయానికి వస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, హరిబాబు, లక్ష్మణ్, రమేష్, యాదగిరి కొండయ్య, లక్ష్మణ్, గోవర్ధన్, తిరుపతి, ఐలయ్య, కృష్ణమూర్తి, మల్లయ్య, చిన్న సంజీవులు, శ్రీను, సుధాకర్, చందు, అంజయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీల అందజేత



గజ్వేల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః గజ్వేల్ మండల పరిధిలోని సింగాటం గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బెండె మధు, పార్టీ సీనియర్ నాయకులు తాటికొండ మధుసదూన్ తోకలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్‌ఎస్ ప్రభుత్వమన్నా. పేదింటి ప్రజల చిరకాల స్వప్నమైన సొంత ఇల్లు కట్టుకోవాలనే వారికి గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు అందించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా కేసీఆర్ వైపు ఉన్నారన్నారు. మూడవసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచ ఏపట్టనున్నారన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతు మా ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల బుచ్చిరెడ్డి, సెక్రటరీ నరేష్‌చారి, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు గౌడ్, వార్డు సభ్యులు జె. సంతోష్‌రెడ్డి, జి. దయాకర్‌రెడ్డి, డి. స్వామి, బి. యాదగిరి, కె. నరేష్ గౌడ్, యు. కర్ణాకర్, వై. శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చేయడం

# చట్టరీత్యా నేరం

### పిల్లలు, వారి తల్లిదండ్రులకు

### ఏసిపి రమేష్ కౌన్సిలింగ్



గజ్వేల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణ ఎడ్యుకేషన్ హబ్ వద్ద గత కొన్ని రోజుల నుండి మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తున్నారని ఏసిపి రమేష్ దృష్టికి రాగా శనివారం షీటీమ్ సిబ్బందితో నిఘా ఉంచగా 11 మంది మైనర్లు డ్రైవింగ్ చేస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రిపుల్ రైడింగ్‌తో వచ్చిన వారిని పట్టుకుని ఏసిపి ముందు హాజరుపరిచారు. ఈ మేరకు ఆయన వారి తల్లిదండ్రులను పిలిపిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్న పిల్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబమంతా బాధపడాల్సి వస్తుందన్నారు. వాహనాలు ఇచ్చినట్లయితే యజమానులపై, తల్లిదండ్రులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వ్వదని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా గజ్వేల్‌లో ట్రిపుల్ రైడింగ్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కౌన్సిలింగ్ నిర్వహించిన 11 మందిపై ఈ పెట్టి కేసులు నమోదు చేసినట్లు ఏసిపి తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ షీ టీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, మహేష్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఇలాకాలో డబుల్ ఇండ్లు ఎప్పుడిస్తారు?

### కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అస్గర్



గజ్వేల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంతోపాటు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకు ఎప్పుడు అప్పగిస్తారని జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అస్గర్ ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని, గత పదేళ్లుగా ఎదురు చూసిన అర్హులైన పేదలకు సొంతింటి కల ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించారు. ముఖ్యంగా మున్సిపల్ పరిధిలో ఐదువేల ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మూడో విడత ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నప్పటికీ ఆ హామీ నెరవేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. గృహలక్ష్మి పథకం పేరుతో పేదలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో నేతల ఆర్భాటం తప్ప పేదలకు అందుతున్న ప్రయోజనం ఏమీ లేదన్నారు.

## తీగుల్ మండల ఏర్పాటుపై సీఎంకు చిన్న చూపెందుకు?

### సర్పంచ్ భాను ప్రకాష్‌రావు



జగదేవ్‌పూర్, అక్టోబర్ 07, మనం న్యూస్ః తీగుల్ గ్రామాన్ని నూతన మండలంగా చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికి 432 రోజులకు చేరుకున్నాయి. మండలంగా ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ వచ్చే లోపు ప్రకటించాలని సర్పంచ్ భాను ప్రకాష్‌రావు కోరారు. ఈ దీక్ష కాలంలో 30 పైగా మండలాలను ప్రకటించిందని, ఇప్పటికైనా తీగుల్‌ను మండలంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఉద్యమ కాలంలో వారితో కలిసి పని చేసినందుకా, కేసులు ఎదుర్కొన్నందుకా, మొట్టమొదట ప్రజాప్రతినిధులను గెలిపించినందుకా అని వారితో గ్రామం మొత్తం వెంట నడిచినందుకా తీగుల్‌పై వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. తక్షణమే తీగును మండలంగా ప్రకటించాలని లేదంటే ఎన్నికల సమయంలో గ్రామస్తులుయువకులు అన్ని పార్టీల ఆగ్రహానికి ప్రతిఘటనకు గురికావాల్సి వస్తుందన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకోవాలి



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేయాలని సిపి శ్వేత తెలిపారు. శనివారం సైక్లింగ్ రెవల్యూషన్ క్లబ్ సభ్యులు ఓటరు చైతన్య యాత్రలో భాగంగా సిపి కార్యాలయంలో సిపి శ్వేతను కలవగా సభ్యులందరినీ ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా విలువైందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ క్లబ్‌కు చెందిన 9 మంది సభ్యులు గ్రామాల్లో, పట్టణాల్లో ఓటు హక్కు విలువను తెలుపుతు 800 కి.మీ.ల దూరం ప్రయాణం చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సేవల గురించి 1950 టోల్‌ఫ్రీ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## పేకాట స్థావరంపై దాడి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 07, మనం న్యూస్ః బహిరంగ ప్రదేశాలలో పేకాట , జూదం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించరాదని, నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ అన్నారు. శుక్రవారం రాత్రి వన్‌టౌన్ పోలీస్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో మహమ్మద్ నసీరొద్దీన్ ఇంట్లో నమ్మదిన సమాచారం మేరకు వెళ్లి రైడ్ చేయగా 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 98, 350 లు, ఏడు మోటార్ సైకిళ్లు, 12 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో పేకాట, జూదం ఆడితే డయల్ 100, కంట్రోల్ రూమ్ 87126 67100కు సమాచారం అందించాలని సూచించారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకై మంత్రి ప్రత్యేక శ్రద్ధ

**-దేశంలో ఎక్కడా లేని విధంగా ఋతుప్రేమ అమలు**

**-స్టీల్ బ్యాంక్‌లతో ప్లాస్టిక్ వినియోగానికి చెక్**

**-మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల**

సిద్దిపేట, అక్టోబర్ 07, మనం న్యూస్ ప్రతినిధిః పట్టణ మహిళల ఆరోగ్యం కోసం మంత్రి హరీష్‌రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఋతుప్రేమ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఈ కార్యక్రమం సిద్దిపేటలో తప్ప దేశంలో మరెక్కడా లేదని మున్సిపల్ ఛైర్మన్ మంజుల అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో 3, 4, 22 వార్డులకు చెందిన మహిళలకు మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్‌రెడ్డి, కొండం కవిత సంపత్‌రెడ్డి, ఎడ్ల అరవింద్‌రెడ్డి, పర్యావరణ ప్రేమికురాలు డా. శాంతితో కలిసి ఋతుప్రేమ కార్యక్ర





మం పట్ల అవగాహన కల్పించి ఉచితంగా ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఋతుప్రేమ కార్యక్రమం నేటితో పట్టణంలోని 43 వార్డులు, నియోజకవర్గంలోని 85 గ్రామ పంచాయతీలలో పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఋతుచక్రం దేవుడిచ్చిన వరమన్నారు. ఋతుచక్రం సక్రమంగా జరిగినపుడే మహిళ ఆరోగ్యంగా, ధృఢంగా ఉంటుందన్నారు. మహిళలందరూ చైతన్యవంతులై పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడడం వల్ల అనారోగ్యానికి దారి తీస్తుందని, మంత్రి హరీష్‌రావు సహకారంతో పట్టణంలోని వార్డులలో స్టీల్ బ్యాంక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా 95 శాతం మందిలో మార్పు వచ్చిందన్నారు. సిద్దిపేటలో ప్రారంభమైన ఇంత గొప్ప కార్యక్రమం రాష్ట్రమంతటా విస్తరించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి సరోజన, డిపిఓ దేవకీ దేవి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి, మెప్మా అధికారులు సాయికృష్ణ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు

**-మంత్రి హరీష్‌రావు కృషితో అన్నింటా మోడల్‌గా సిద్దిపేట**

**-హమాలీ కార్మికులకు యూనిఫామ్, టిఫిన్ బాక్సుల పంపిణీ**

**-ఏఎంసి ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్**

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 07, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ హమాలీలకు యూనిఫామ్‌లను, టిఫిన్ బాక్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో హమాలీలకు దుస్తులను, టిఫిన్ బాక్స్‌లను అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిద్దిపేట సస్యశ్యామలం అయిందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడూ హమాలీ సోదర సోదరీమణులను పట్టించుకోలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఎంతో కష్టపడి పని చేస్తున్న హమాలీలకు ఇలాంటి ఆలోచన చేయడం అభినందనీయమన్నారు. సిద్దిపేట దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. మంత్రి హరీష్‌రావు చొరవతో సిద్దిపేట ప్రతి రంగంలో మోడల్‌గా నిలిచిందని మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎక్కడా అభివృద్ధి



జరగలేదని, కానీ నేడు నలువైపులా విద్యా సంస్థలతో వెడల్పైన రోడ్లతో రిజర్వాయర్లతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో పచ్చని చెట్లతో అభివృద్ధి చెందిన పట్టణాల సరసన నిలిచిందన్నారు. 335 మందికి రెండు జతల చీరలు, డ్రెస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ఛైర్మన్ గంప రామచందర్‌రావు, డైరెక్టర్లు దరిపల్లి చంద్రం, మొరంశెట్టి సంతోష్, కదుర్ల హేమంత్, సత్యంరెడ్డి, నక్క రాజేందర్, సంపంగి తిరుపతి, మార్కెట్ కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న కలలను సాకారం చేసుకోవాలి

**-అశ్వ యునిఫ్ వ్యవస్థాపకులు ఆర్‌టియం ఆచార్య వెంకట్**

**-ఇందూర్ కళాశాలలో లైవ్ యువర్ డ్రీమ్స్‌పై వర్క్‌షాప్**

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 07, మనం న్యూస్ః కలలను కనడం, వాటిని సాకారం చేసుకోవడం ద్వారా జీవితంలో వెలుగులు నిండుతాయని అశ్వ యునిఫ్ వ్యవస్థాపకులు ఆర్‌టియం ఆచార్య వెంకట్ అన్నారు. పొన్నాల గ్రామ శివారులోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో లైవ్ యువర్ డ్రీమ్స్‌పై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతో పాటు మానసిక స్థితి ఎలా ఉండాలో ఆత్మస్థైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలో అవగాహన కల్పించారు. నేటి రోజులలో చదువుతోపాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఇందూర్ కళాశాలలో విద్యార్థులు సీటు లభించడం చాలా అదృష్టమని, ప్రశాంత వాతావరణంలో విద్య దొరుకుతుందన్నారు. ప్రణాళికాబద్ధంగా లక్ష్యాన్ని ఎంచుకొని దానికై తపనపడుతూ విజయాన్ని సాధించాలన్నారు. పోటీతత్వం పెరుగుతుందని, దానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో నిర్వహించే వర్క్‌షాప్‌ల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో ఉపయోగించుకోవాలన్నారు. ఇప్పటికే తమ కళాశాలలో ఎంతోమంది విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించామని, తద్వారా విదేశాల్లో గొప్ప కంపెనీలలో ఉద్యోగాన్ని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఓ రఘు, హెచ్‌ఓడి పాండురంగం, హెచ్‌ఎస్. మహేష్, మంగమ్మ, రఘు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ విగ్రహానికి ఆశా వర్కర్ల వినతి



దుబ్బాక, అక్టోబర్ 07, మనం న్యూస్ః ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శనివారం దుబ్బాకలో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 రోజులుగా ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పరిష్కరించకపోవడం దారుణమన్నారు. వారికి వెంటనే రూ. 18 వేల వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పిఎఫ్‌సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, శ్యామల, మంజుల, శారద, అనిత, బాబాయ్, చంద్రకళ, నాగరాణితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని శోభాయాత్ర

### -హాజరైన బీఆర్ఎస్ యువ నాయకులు దండ్ల కరణ్



అమీన్‌పూర్, అక్టోబర్ 07, మనం న్యూస్ ప్రతినిధిఃఅమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో అయ్యప్ప యూత్ ఆధ్వర్యంలో గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటలో మొదటి లడ్డు రూ. 80 వేలకు రాములు, రెండవ లడ్డు రూ. 45 వేలకు జంగయ్య, 3వ లడ్డు రూ. 20 వేలకు రాజు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి సునీత సత్యానారాయణ హాజరయ్యారు. తెలంగాణ జానపద గాయని తేజుప్రియ ఆర్కెస్ట్రా ట్రూప్ యువతను ఉర్రూతలూగించింది. గ్రామ మహిళలు యువకులు ఆటపాటలతో వినాయకుడికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అయ్యప్ప యూత్ సభ్యులు మాట్డాతూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించామని, ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా శ్రీశైలం పాతాళ గంగలో నిమజ్జనం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాణిక్యం, వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి నేపాల్ మదేశ్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పరామర్శ



పటాన్‌చెరు, అక్టోబర్ 07, మనం న్యూస్ః పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కుమారుడు గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి అకాల మరణం పట్ల నేపాల్ దేశంలోని మదేశ్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సరోజ్‌కుమార్ యాదవ్ శనివారం పరామర్శించారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్తున్న విష్ణు మరణం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు.

# కార్యకర్తలందరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటా

### కాంగ్రెస్ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్

పాపన్నపేట, అక్టోబర్ 07, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు భరోసానిచ్చారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీనగర్, ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, పార్టీ ఒక కుటుంబ సభ్యునిగా ఉంటానన్నారు. ప్రతి ఒక్కరు సహకరించి ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. పదేళ్ల కాలంలో మెదక్ అభివృద్ధికి నోచుకోలేదని, రోహిత్ ఎంట్రీ తర్వాత శంకుస్థాపనలు చేస్తూ నియోజకవర్గ ప్రజలను నమ్మబలికే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అవకాశం ఇస్తే మాటల్లో కాదు చేతల్లో మెదక్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మెదక్ ప్రజలు పద్మా





దేవేందర్‌రెడ్డి ఓటమిని కోరుకుంటున్నారన్నారు. కష్టం వస్తే చెప్పుకోవడానికి కూడా ఎవరు లేరని మెదక్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఓట్ల కోసం పోటీ చేసే నియోజకవర్గాల్లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా సేవలు చేశామని గుర్తు చేశారు. ఇదివరకే ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని, తన కొడుకు రోహిత్‌కు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల నాయకులు ప్రశాంత్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు సుప్రభాతరావ్, టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రా గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, శ్రీకాంతప్ప,గంగా నరేందర్, జీవన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

### హాజరైన ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 07, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను సర్పంచ్ మంజుల రమేష్, ఎమ్మెల్సీ యాదరెడ్డి, ఎంపిటిసి కిరణ్ గౌడ్‌లతో కలిసి ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పల్లెల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, గ్రామాల అభివృద్ధి పట్టణాలకు ధీటుగా సాగుతుందన్నారు. బిఆర్ఎస్ పానలలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. మండల కేంద్రంలో మైనార్టీ షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన, బిజి వెంకటాపూర్ గ్రామంలో గృహలక్ష్మి పథకాన్ని అందించి, మునిగడపలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ల పంపిణీ, మాందాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి , పలుగుడ్డ అంగన్‌వాడి భవన నిర్మాణానికిశంకుస్థాపనతోపాటు నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం చేయడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, ఎంపిపి బాలేశం గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఏఎంసి వైస ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ జిల్లా నాయకులు సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అంబేద్కర్ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం

### ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హామీ



జిన్నారం, అక్టోబర్ 07, మనం న్యూస్ః జిన్నారం మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. జిన్నారం మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ భవనం శిథిలావస్థకు గురయ్యాయని, వాటిని పునర్నిర్మాణం చేపట్టాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఫంక్షన్ హాల్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత క్యాన్సర్, గుండె వ్యాధుల వైద్య శిభిరం ప్రారంభం

### టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్



సంగారెడ్డి, అక్టోబర్ 07, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేటలో సూర్య నర్సింగ్ హోమ్ డాక్టర్ కిషోర్ కుమార్ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి హైదరాబాద్, లయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్, గుండె వ్యాధుల నిర్ధారణ పరీక్షల శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యాన్ని మొదటి ప్రాధాన్యతగా చూసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నట్లయితే ప్రతి పనిలోనూ చురుగ్గా వ్యవహరిస్తామన్నారు. డా. కిషోర్ కుమార్ మాట్డాతూ ఈ మెగా క్యాంప్‌లో 520 మందికి అవసరమైన పరీక్షలు స్కానింగ్ చేసి ఉచితంగా మందులు అందించామన్నారు. ఈ సందర్భంగా డా. కిషోర్‌కు, లయన్స్ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇంత గోపాల్, కౌన్సిలర్లు విశ్వనాథం, విద్యాసాగర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.